క్లుప్తంగా

పంచశీల బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బురుడుగల్లీలో ఇటీవల పంచశీల జెండా గద్దె, సంఘం బోర్డును మున్సిపల్, పోలీస్ సిబ్బంది కూల్చివేశారని వెంటనే మళ్లీ ఏర్పాటు చేయాలని దళిత కళ్యాణ సమితి అధ్యక్షుడు పింకి పాయక్‌రావు అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గద్దెకు అనుమతి ఉండగా, వేరే వ్యక్తులు అకారణంగా కాషాయ జెండా గద్దెను ఏర్పాటు చేశారన్నారు. ఈ విషయం పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా తొలగించారన్నారు. ఇటీవల అర్ధరాత్రి మున్సిపల్ అధికారులు, సిబ్బంది మా జెండాను, గద్దెను తొలగించారన్నారు. వెంటనే జెండా గద్దెను నిర్మించకుంటే ఆందోళనలు చేస్తామన్నారు. నాయకులు బంగారు సాయిలు, మోహన్, భీమ్ ఆర్మీ అజయ్, విజయ్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సదస్సును జయప్రదం చేయండి



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ భవన్‌లో ఆదివారం నిర్వహించనున్న పెన్షనర్ల జిల్లాస్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ సంఘాల నాయకులు, ఎంప్లాయీస్ స్టడీ సర్కిల్ జిల్లా కన్వీనర్ రాంమోహన్‌రావు అన్నారు. నగరంలోని సంఘ కార్యలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఈవీఎల్ నారాయణ, లావు వీరయ్య, లక్ష్మీనారాయణ, రాధా కిషన్, తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్ నగర్ పద్మజ్యోతి పద్మశాలి సంఘం 49వ తర్ఫా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం రాత్రి జరిగింది. కార్యక్రమానికి జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు దీకొండ యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పద్మశాలీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు సంఘాల బాధ్యులు కృషి చేయాలన్నారు. అనంతరం సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అంకం రాజేందర్, గజం సుదర్శన్, కోశాధికారి సుప్పాల వెంకట లక్ష్మణ్‌తోపాటు ఇతర కార్యవర్గ సభ్యులతో నగర సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా ప్రతినిధులు పుల్గం హన్మాండ్లు, గుడ్ల భూమేశ్వర్, బత్తుల భుమయ్య, కొట్టూరి హన్మండ్లు, పాము రాకేష్, బొమ్మెర సాయన్న, పెంట నారాయణ, కట్ట వరప్రసాద్, గడ్డం సురేష్, బత్తుల మురళి, రెగోండ మెహన్‌కూమార్, పెంట అంబదాస్, అడిచర్ల మధుసూదన్ పాల్గొన్నారు.

పీవీ రావుకు ఘన నివాళి



నిజామాబాద్‌నాగారం:మాలమహానాడు వ్యవస్థాపకుడు పీవీరావు జయంతిని సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని పూలాంగ్‌చౌరస్తాలో ఆయన చిత్రపటానికి మాలమహానాడు నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మాల మహానాడు ప్రతినిధులు గైని గంగారాం, సక్కి విజయ్ కుమార్, సక్కి ప్రభంజన్, సుంకరి విజయ, సక్కి చంద్రశేఖర్, గైని విద్యాసాగర్, మగ్గిడి దేవరాజ్, ప్రశాంత్, బేగరి శోభన్, దండు అనిల్, సుంకరి మల్లేష్, సంధ్య, మంజుల, లావణ్య, గంగామణి పాల్గొన్నారు.

ధర్పల్లిలో ఆరోగ్య శిబిరం



ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు పలువురికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. వైద్యులు శివశంకర్, శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంత భవనాలు కరువు

- రూరల్ మండలంలో 19 గ్రామాలుండగా కేవలం రెండు గ్రామాల్లోనే ఏర్పాటు
- మిగిలిన గ్రామాల్లో జీపీ కార్యాలయాల్లో వైద్యసేవలు నిర్వహిస్తున్న సిబ్బంది



అర్ధంతరంగా నిలిచిన ఆరోగ్య ఉపకేంద్రం భవనం పనులు



గుండారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఆరోగ్య ఉపకేంద్రం

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని చాలా గ్రామాల్లో ఆరోగ ఉపకేంద్రాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 19 గ్రామాలు ఉండగా కేవలం మల్లారం, తిర్మన్‌పల్లి గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయి. మిగిలిన గ్రామాల్లో ఏఎంఎంలు, సెకండ్ ఏఎన్‌ఎంలు గ్రామాల్లోని పంచాయతీ భవనాల్లో ప్రజలకు చికిత్సలు, మందులు అందిస్తున్నారు. దీంతో ఆరోగ్యఉపకేంద్రాలు లేని గ్రామాల్లో ప్రజలు వైద్యం, మందుల కోసం నిత్యం అవస్థలు పడుతున్నారు.

గుండారంలో నిలిచిన పనులు..

మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన గుండారం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రానికి స్థలం కేటాయించి నాలుగేళ్లు అవుతుంది. అప్పట్లోనే భవన నిర్మాణం కోసం పనులు ప్రారంభించగా, కాంట్రాక్టర్ పనులను అర్ధంతరంగా నిలిపివేశారు. అసంపూర్తి పనుల కారణంగా ప్రస్తుతం జీపీ భవనంలోని ప్రత్యేక గదిలో వైద్య సిబ్బంది ప్రజలకు సేవలు అందిస్తున్నారు. మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా గ్రామాలకు ఆరోగ్య ఉపకేంద్రాలు లేకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంత భవనాలు నిర్మించి, వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం..

మా గ్రామంలో ఇప్పడి వరకు ఎలాంటి ఆరోగ్య ఉప కేంద్రం లేదు. గ్రామంలో ఉన్న గర్భిణులు, బాలింతలు, చిన్నారులు వైద్య సేవల కోసం గుండారం గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రానికి వెళుతుంటారు. గ్రామంలో ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో ప్రజలు సమీప గ్రామాలకు ఇబ్బందులు పడుతూ వెళ్లాల్సి వస్తోంది.

–అంజలి, మల్కాపూర్ (ఏ)

అధికారులు స్పందించాలి..

గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రానికి దాదాపు మల్కాపూర్(ఏ), అనంతగిరి, సమీప గ్రామాలకు చెందిన గర్భిణులు, బాలింతలతోపాటు రోగులు వస్తూంటారు. గతంలో ఆరోగ్య ఉప కేంద్రం పంచాయతీ కార్యాలయంపై ఉండేది. రోగులకు ఇబ్బందికరంగా ఉండటంతో కింది గదికి మార్చాం. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

–ఒంటెల శంకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, గుండారం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: నగరంలోని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ ద్వారా 49 మందికి రూ.11,95,000 విలువైన చెక్కులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, ఆకుల శ్రీనివాస్, మాస్టర్ శంకర్, సాయివర్ధన్, హరీష్‌రెడ్డి, పంచరెడ్డి శ్రీధర్, ఇప్పకాయల కిషోర్, పల్నాటి కార్తీక్, మండలాల అధ్యక్షులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నాటుడెందుకు.. నరుకుడెందుకు..!



డిచ్‌పల్లి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో విద్యుత్ సిబ్బంది నరికివేసిన చెట్లు

- హరితహారంలో నాటిన మొక్కలు
- విద్యుత్ తీగలకు తగులుతున్నాయని నరికేస్తున్న వైనం

డిచ్‌పల్లి: హరితహారం పేరిట ప్రతి ఏడాది వివిధ విభాగాల ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పేరిట ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, ఇతర ప్రధాన రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటుతారు. మొక్కలు పెరిగి చెట్లుగా మారిన తర్వాత అవి విద్యుత్ తీగలకు తగులుతున్నాయని చెబుతూ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ప్రతి ఏటా వేసవి కాలంలో చెట్లను నరికివేస్తున్నారు. తీగలకు తగులుతున్న కొమ్మలను నరికివేయకుండా చెట్ల కాండం వరకు నరికివేస్తున్నారు. దీంతో అవి తిరిగి పెరగడానికి చాలా సమయం పడుతోంది. డిచ్‌పల్లి–నిజామాబాద్ ప్రధాన రహదారిపై, డిచ్‌పల్లి మండల కేంద్రంతోపాటు నడిపల్లి, బర్ధిపూర్, ధర్మారం(బి) గ్రామాల శివారులో విద్యుత్ తీగల కింద ఉన్నాయనే పేరిట విద్యుత్ శాఖ సిబ్బంది వందలాది మొక్కలను నరికివేస్తున్నారు. దీనిపై అటవీశాఖ సిబ్బంది ఎంపీడీవోతో పాటు సంబంధిత జీపీల్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అసలు మొక్కలు నాటే సమయంలోనే విద్యుత్ తీగల కింద కాకుండా కొంచెం అవతలి వైపు నాటితే బాగుంటుందని, కానీ లెక్కల్లో మొక్కలు చూపాలనే ఆత్రంతో ఇష్టారీతిన నాటుతున్నారని విద్యుత్ శాఖ అధికారులు ఆరోపిస్తున్నారు. ఆయా శాఖల అధికారుల మధ్య సమన్వయం కొరవడి ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇకనైనా మొక్కలు నాటే సమయంలో ఇలాంటి పరిస్థితులు రాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



జక్రాన్‌పల్లిలో డ్యాన్స్ పోటీలకు హాజరైన విద్యార్థులు

జక్రాన్‌పల్లి: వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జక్రాన్‌పల్లి ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. జక్రాన్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం వేసవిశిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. శిబిరంలో నృత్యం, చిత్రలేఖనం, కరాటే, యోగా, కంప్యూటర్ కోర్సులలో ప్రత్యేక శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 24వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు. హెచ్‌ఎంలు లింగన్న, శ్రీనివాస్‌రెడ్డి, ముత్యంరెడ్డి, రాజు, సత్యనారాయణ, పద్మావతి, పీఆర్టీయూ ప్రతినిధులు గోపి, అశోక్ పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్

సిరికొండలో..

సిరికొండ: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో వేసవి శిక్షణ శిబిరాన్ని ఎంఈవో రాములు శనివారం ప్రారంభించారు. ఈ శిబిరం ఈ నెల 25 వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. నృత్యం, కరాటే, యోగా, ఎంబ్రాయిడరీ లాంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

నగరంలో..

నిజామాబాద్ రూరల్: నగరంలోని రామకృష్ణ విద్యాలయంలో వేసవి శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. శిబిరంలో యోగా, చెస్, భగవద్గీత పారాయణం, కంఠస్థ విషయాలు నేర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అంజేశారు. నిర్వాహకులు ఎస్ఎస్ చారి, హెచ్‌ఎం శశిరేఖ శ్రీనివాస్, కరస్పాండెంట్ సముద్రాల మధుసూదనాచారి, మాధురి తదితరులు పాల్గొన్నారు.





సిరికొండ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు.. నగరంలో విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న నిర్వాహకులు

ఆధ్యాత్మికం

వైభవంగా లక్ష్మీనృసింహస్వామి జన్మదిన వేడుకలు



ధర్పల్లి: మండల కేంద్రంలోని లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఖిల్లా డిచ్‌పల్లిలో నేడు..



డిచ్‌పల్లి:మండలంలోని ఖిల్లాడిచ్‌పల్లి (దీక్షానగరం) గ్రామంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారం జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించనున్నారు. ఈనెల 3నుంచి జన్మదిన ఉత్సవాలు కొనసాగుతున్నట్లు ఆలయ అర్చకులు వడియాల్ రవికుమార్ తెలిపారు. సోమవారం స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు బైరాపూర్ పోచమ్మ తల్లి జాతర

మోపాల్: మండలంలోని బైరాపూర్ పోచమ్మ తల్లి ఆలయం జాతరకు ముస్తాబైంది. జాతర సందర్భంగా నేడు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, రథయాత్ర నిర్వహిస్తారు. సోమవారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నారు. జాతర సందర్భంగా మండలంతోపాటు గాంధారి, నిజామాబాద్ జిల్లా కేంద్రం, నిజామాబాద్ రూరల్, డిచ్‌పల్లి, తదితర మండలాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో రానున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

ఆరె కటికలు రాజకీయాల్లో ఎదగాలి



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సభ్యులు

నిజామాబాద్‌నాగారం: ఆరె కటికలు రాజకీయ అవకాశాలను ఒడిసి పట్టుకుని ఎదగాలని ఆరె కటిక రాష్ట్ర ట్రస్టు చైర్మన్ గొలికార్ నర్సింగరావు పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగర ఆరె కటిక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం రాత్రి జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఆరెకటికలు వ్యూహాత్మక వైఖరితో ముందుకు సాగాలన్నారు. రాజకీయాధికారం అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు జమాల్పూర్ రమేష్ మాట్లాడుతూ.. ఆరె కటికల ఆత్మ గౌరవం పెరిగే విధంగా పనిచేస్తానని అన్నారు. రాష్ట్ర నాయకులు రవిలాల్, మురళీధర్, జితేందర్, సంజయ్‌రాజ్, నాగోజీ, నెహ్రూ బియ్యకర్, బిల్లి శంకర్, గాంధీ, మోహన్ లాల్, శివ చరణ్, ఆంకార్ మహేష్, శంకర్, పిల్లి శ్రీకాంత్, లక్ష్మణ్, రవి, ఆనంద్, శ్రీనివాస్, రాజేష్, జమాల్పూర్ గణేష్, రాజశేఖర్ ఉన్నారు. నగర ప్రధాన కార్యదర్శిగా న్యంతాబాద్ అశోక్, కోశాధికారిగా మిర్యాలకర్ ఓం ప్రకాష్, గౌరవ అధ్యక్షుడిగా ఆంకార్ రాజారామ్ ప్రమాణస్వీకారం చేశారు.

పనిభారం తగ్గించాలి



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవనంలో ఉద్యోగులకు పనిభారం తగ్గించాలని,ఆర్టిజన్ ఉద్యోగులకు 8 గంటల పనిగంటలు కల్పించాలని సీఐటీయూ కార్యదర్శి నూర్జహాన్ కోరారు. సమస్యను విద్యుత్ అధికారులకు విన్నవించగా అంగీకరించినట్లు ఆమె తెలిపారు.జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ఆర్టిజన్ ఉద్యోగుల పనిభారం తగ్గించాలని,8 గంటల పని కల్పించాలని అధికారులను కోరామని, దానికి వారు అంగీకరించి సర్క్యూలర్ జారీచేశారన్నారు.అన్ని డివిజన్, సబ్ డివిజన్ సెక్షన్లలో కూడా ఈ సర్క్యూలర్‌ను అమలు చేయాలన్నారు.నాయకులు నరేష్, గంగాధర్, మురళి, మహేష్,రాజు, రవీందర్, నవీన్ పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాకేంద్రంలోని ఖిల్లా చౌరస్తా వద్ద సార్వత్రిక సమ్మె పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కటారి రాములు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాల డ్రైవర్‌లను కఠినంగా శిక్షించే హిట్ అండ్ రన్ సెక్షన్ 106(1(2)ను రద్దు చేయాలన్నారు. ఈ ప్రమాదాల్లో డ్రైవర్లకు 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.7 లక్షల జరిమానా విధించే సెక్షన్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రవాణారంగ కార్మికులను అదుకోవడం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు సయ్యద్ రఫీయుద్దిన్, సయ్యద్ ఇర్ఫాన్, షేక్ జావిద్, షేక్ మసూద్, షేక్ మజీద్ పాల్గొన్నారు.

మామిడిపల్లిలో బడిబాట



పెర్కిట్(ఆర్మూర్): బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో శనివారం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ చైతన్యపరిచారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డి.రవీందర్, ఉపాధ్యాయులు ఎం.మోహన్, బి. విఠల్, శోభ, భాను ప్రకాష్, లింబాద్రి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 సింగిల్ -11.00, 4.40
హిట్-1.30, 7.30
జగదేకవీరుడు అతిలోక సుందరి-10.30
స్క్రీన్-2 సింగిల్-1.30, 7.30, 10.30
స్క్రీన్-3 జగదేకవీరుడు అతిలోక సుందరి-11.00, 4.30
శుభం-1.40, 7.20, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 సచిన్-11.20,
సింగిల్-1.40, 7.25, 10.10 -రైడ్-2(హిందీ)-4.25
స్క్రీన్-2 తుడరుమ్-11.20
శుభం-2.40, 5.20, 8.00, 10.40
స్క్రీన్-3 జిల్సీ-11.00 - రైడ్-2(హిందీ)-1.45
కలియుగం-8.00 - హిట్-4.45, 10.25
స్క్రీన్ -4 సీఎం పెళ్లాం-11.40
జగదేకవీరుడు అతిలోకసుందరి-2.30
బ్లైండ్‌స్పాట్-5.40- రైడ్-2(హిందీ)-7.45
తుడరుమ్-10.40

లలితామహల్ శుభం దేవి సింగిల్
నటరాజ్ జగదేకవీరుడు అతిలోకసుందరి
విజయ్ హిట్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,680	వెండి(కిలో)	1,10,000
22 క్యారెట్స్	90,450		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	190
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	50	పచ్చిమిర్చి	35	50
జీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	35	60	ఆలుగడ్డ	25	50
బీర్నెసుకాయ	80	120	గోబిగడ్డ	8	16
కాకరకాయ	30	50	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	70	100	చామగడ్డ	60	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	80	మామిడికాయ	30	50

–సుభాష్‌నగర్

సంక్షిప్తం

హైదరాబాద్ తరలిన జీపీ కార్యదర్శులు



సిరికొండ:మండలంలోని జీపీ కార్యదర్శులు శనివారం హైదరాబాద్ తరలివెళ్లారు. పెద్ద అంబర్‌పేట్‌లోని వీఆర్‌సీ కన్వెన్షన్‌లో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడానికి వెళ్లినట్లు వారు తెలిపారు. ఫోరం మండలాధ్యక్షుడు శ్రీకాంత్, సతీష్, వినీల్, ప్రశాంత్, తిరుపతి తదితరులు వెళ్లారు.

యువకుల రక్తదానం

జక్రాన్‌పల్లి: చింతలూర్ గ్రామానికి చెందిన కొలిప్యాక్ సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్ శనివారం తన పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేశాడు. ఆర్మూర్ బ్లడ్ బ్యాంక్‌లో శ్రీనివాస్‌తోపాటు సాయిరాం, స్నేహిత్‌రెడ్డి రక్తదానం చేశారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడికి సన్మానం

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామానికి చెందిన బండారి నరేష్ ఇటీవల బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ రూరల్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా శనివారం గ్రామంలోని రామాలయంలో ఆయనను ఆలయకమిటీ సభ్యులు సన్మానించారు. చైర్మన్ పురుషోత్తం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్‌కు అభినందన

నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నీరడి లక్ష్మణ్ ఇటీవల డాక్టరేట్ పొందాడు. ఈనేపథ్యంలో శనివారం జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావ్ ఆయను జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు సంఘంలో సన్మానించారు.

చర్చిలో ముగిసిన శిక్షణ తరగతులు

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి సీఎస్ఐ వెస్లీ చర్చిలో మూడు రోజులుగా నిర్వహించిన వేసవి ప్రత్యేక శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ప్రెస్‌బీటర్ ఇన్‌చార్జి రెవ. స్టివెన్ కుమార్ అధ్యక్షతన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో సమీప గ్రామాల నుంచి చిన్నారులు హాజరు కాగా, వారికి కథలు, డ్రాయింగ్, క్విజ్ కాంపిటీషన్, దేవుని పట్ల భక్తి, అంకితభావంతో ఎలా ఉండాలి విషయాలను వివరించారు. విద్యార్థులు వివిధ రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రేమవిందు ఏర్పాటు చేశారు.పాస్టర్లు రమేష్ కుమార్, రాజ్ కుమార్, రవిందర్, పాస్టరేట్ సెక్రెటరీ సామ్యూల్, సండే స్కూల్ సెక్రెటరీ, రత్నం, ప్రాపర్టీ సెక్రెటరీ ప్రశాంత్, డీసీ డెలిగేట్స్ ధన్‌రాజ్, మురళి, సండే స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

